# పట్టుచీర

-శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల

ఉత్తరం చేతిలో పట్టుకుని లోపలికి పరుగెట్టింది శశి. మూడు నెలల క్రితం ముచ్చటగా పడిన మూడు ముళ్ళు ఆమెలో కొత్త పులకింతలు రేపుతున్నాయి. ఉండుండి మంగళసూత్రాలు ఊరికే గిలిగింతలు పెడుతున్నాయి. అలవాటుగా పరుగుపెడితే కాలి మట్టెలు, పట్టాల మువ్వలు మురిపెంగా మోగుతున్నాయి. బంగారు గాజుల మధ్య ధగధగ మెరిసే మట్టిగాజుల మౌన సంగీతాలు మదిలో వినిపిస్తున్నాయి.



'అమ్మాయీ! ఉత్తరం ఎక్కడ్నించి' వంటింట్లోంచి కాంతమ్మ మూడోసారి కేకవేసింది. శశి అప్పటికే ఉత్తరం తెరిచి రెండుసార్లు చదవడం పూర్తి చేసింది. మంత్ర ముగ్ధలా అదే మళ్ళీ మొదలుపెట్టబోతుండగా- తల్లి కేక వినిపించింది.

''ఆ... వస్తున్నాను'' అంది.

''రానక్కరలేదు. ఉత్తరం ఎక్కడి నుంచీ అంటే మాట్లాడవేమే మా తల్లీ'' అంది.

'ఆయన రాశారమ్మా' అంది నెమ్మదిగా. ఆ మాటతో తల్లి మరింక మాట్లాడదన్న ఆశతో-

''ఏమంటాడు'' అంటూ దీర్ఘం తీసింది కాంతమ్మ.

''ఏమీలేదు. అంతా బాగున్నార్ట'' అంది ముక్తసరిగా. కాంతమ్మ ఆశ్చర్యంగా కూతురి ముఖంలోకి చూసి, ''అదేమిటే అంత పెద్ద కాగితంలోనూ ఆ రెండు ముక్కలేనా'' అని- ''సర్లే పిచ్చి ముఖమా! ఏవో రాసివుంటాడు అల్లుడు'' అంటూ పనిలో పడిపోయింది. తల్లి అక్కడితో వదిలినందుకు తేలికగా నిట్టూర్చింది. శశి మళ్ళీ ఉత్తరం చదవటం మొదలుపెట్టింది. చివర రాసిన మాటలు ఆమెను మరీ గిలిగింతలు పెడుతున్నాయి.

''శశీ డియర్! మామిడి పండు రంగు మీద నల్ల జరీ అంచు పట్టు చీర నీకెంతో బాగుంటుందని ఊహించుకుంటూ నేనే స్వయంగా వెళ్ళి కంచి షోరూంలో కొన్నాను. నువ్వా చీరలో ఎంత మెరిసిపోతావో చూడాలని తహతహలాడిపోతున్నాను. నేను శుక్రవారం వస్తున్నాను. మళ్ళీ శనివారం ఆఫీసు టైముకి యిక్కడికి వచ్చేస్తాను. ఆ చీర కట్టుకుని నువ్వు పూజ పేరంటం చేసుకుని నా దగ్గర కొచ్చి, మెత్తని ఆ పట్టు చీరలో...''

శశి చటుక్కున ఉత్తరం చదవడం మానేసింది. ఆమె బుగ్గలు కెంపులయ్యాయి. సిగ్గుతో వొళ్ళంతా పులకించిపోయింది. తనకి అత్తవారు శ్రావణ పట్టీ పట్టు చీర మడతలో ఉత్తరం భద్రంగా దాచుకుంది.

***


ఆఖరి పేరంటం పూర్తి చేసుకుని శశి వేగంగా నడుస్తోంది. ఎన్నాళ్ళకో చూసిన లక్ష్మి మధ్యలో కనిపించి పది నిముషాలు ఆపేసింది. అయినా హడావిడిగా వదిలించుకుని వచ్చేసింది. మనసు నిండా అలజడి. ఈయన వచ్చేశారే! వచ్చేస్తే తనింకా రాలేదని చిటపటలాడుతున్నారేమో! అమ్మ కాఫీ అయినా ఇచ్చిందో లేదో- అమ్మ కాఫీలో పంచదార ఎక్కువ వేస్తుంది. ఆయనకి కాఫీలో పంచదార ఎక్కువ పడకూడదు. చేదుగా వుండాలి.

శశి అనేక రకమైన ఆలోచనలతో సతమతమవుతూ చకచకా నడుస్తోంది. సన్నగా జల్లు ప్రారంభమైంది. ఆరు గంటలయిందో లేదో చీకట్లు ముసురుకున్నాయి. ఎలాగైతేనేం పరుగులాంటి నడకతో యింట్లోకొచ్చిపడింది శశి.

భర్త వచ్చేశాడేమో చూసింది. వచ్చిన జాడేం లేదు. తల్లి నడుగుదామనుకుంది. వెంటనే సిగ్గు వచ్చి ఆగిపోయింది. అంతలోనే వచ్చి తను లేదని మళ్ళీ బయటకెళ్ళిపోలేదు కదా అని భయపడిపోయింది.

ముఖం చూసుకుంది అద్దంలో-

మెడనిండా గంధం- అందరూ పెట్టిన బొట్టు ఎదిగి ఎదిగి పావలా కాసంతయింది. జడలో చేమంతులు మల్లెలు చెంపల మీంచి తొంగిచూస్తున్నాయి.




**క**ట్టమంచి రామలింగారెడ్డి గారు నోరు కదిపితే హాస్యోక్తులు జారేవి సంభాషణలో. ప్రసంగాలలో చమత్కారం పాలు ఎక్కువగా వుండేది. ఒకసారి మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో తన కంపార్టుమెంటు దిగి, రెడ్డిగారు అటూ ఇటూ పరికిస్తున్నారు. ఇంతలో ఒకాయనొచ్చి నమస్కరించి తనని పరిచయం చేసుకున్నాడు. ఆయనెవరో గ్రహించిన రెడ్డిగారు ''అయ్యా ఇప్పుడు కావాల్సింది పోర్టర్ గాని, రిపోర్టర్ కాదు'' అన్నారు.

కట్టమంచి ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా వున్న రోజులలో పి.కమలమ్మ అని ఒక సెనేట్ సభ్యురాలు వుండేది. ఆమె ముక్తసరిగా మాట్లాడేది. పైగా ఆమె మాటలు చాలా కటువుగా కూడా వుండేవి. ఒక సమావేశంలో ఆమె అందరితో కలివిడిగా, సౌమ్యంగా మాట్లాడడం గమనించారు రెడ్డిగారు. అంతేగాక ఆమెకు ఆ మధ్యనే పెళ్ళి అయినట్టూ, పి.కమలమ్మ, బి.కమలమ్మ అయినట్లు కూడా రెడ్డిగారికి తెలిసింది. తర్వాత రామలింగారెడ్డిగారు ''కారణ మేమైన కానిండు. వివాహ మూలమున పరుషములు సరళములైనందుకు సంతోషముగా యున్నది'' అని వ్యాఖ్యానించారు.

పాత సినిమా పాట గుర్తుకొచ్చింది.

పడమట సంధ్యారాగం .

కుడి ఎడమల కుసుమ పరాగం- అంటూ కూని రాగం తీసుకుంటూ కాళ్ళు కడుక్కోటానికెళ్ళింది.

''అమ్మాయి శశీ- ఆ పట్టు చీర మార్చుకుని ముందు గది కాస్త సర్దు. మరీ గందరగోళంగా వుంది. అతనొస్తాడు.'' అంది వంటింట్లోంచి. సెనగలు సాతాళిస్తున్న గుబాళింపు గుప్పుమంది.

శశి చీర మార్చుకుండా ఇల్లు శుభ్రంగా సర్దేసింది. చీపురుతో ఊడ్చి పోగు తలుపు చాటుకి తోసింది. ఇంతలో కాంతమ్మ ''చీర మార్చుకోవే! పాడయి పోతుంది'' అంటూ దీర్ఘం తీసింది.

''మార్చుకుంటాలే'' అంటూ తనూ సాగదీసి తలలో పూలు సర్దుకోవడం - బొట్టు చిన్నదిగా సరదిద్దుకోవడం చేస్తోంది.

మదిలో- చెలి మోహనరాగం ఊ... ఊ... జీవితమే మధురానురాగం.

వాన జల్లు కాస్త పెరిగింది. శశి గుండె దడదడలాడింది. మధ్యలో తడిసిపోతారేమో- తల తడిస్తే మంచిది కూడా కాదు- అసంకల్పితంగా వీధి వాకిట్లోకి వెళ్ళి చూసింది.

రివ్వున గాలి ముంగురుల్ని రేపింది. సన్నటి జల్లు జాకెట్టును తడిపింది. మళ్ళీ ఇంట్లోకి వచ్చింది.


''ఇదిగో చెప్పిన మాట వినవు కదా! వానలో కూడా తడిపేసుకుంటావెందుకు ఖరీదైన చీర-, విప్పేసి వాయిల్ చీర కట్టుకుని, సాపుగా మడతెట్టుకునీ...'' తల్లి మాటల్ని తుంచేస్తూ...

''అబ్బ వుండవే! చంపుకుతింటున్నావు. మార్చుకుంటాను లేవే'' అని విసుక్కుని, అక్కడే వున్న వార పత్రిక అందుకుని తిరగేయడం మొదలెట్టింది.

ఆమె బుర్ర చురుకుగా ఆలోచిస్తోంది. ఈ మహానుభావులు మరో అర గంట ఆలస్యం చేస్తే, అమ్మ నన్ను సాధించి సాధించి పట్టు చీర మార్పించి గానీ వూరుకోదు. తీరా ఆయన వచ్చేసరికి తనా చీరలో వుండకపోతే కోపమొస్తుందేమో! కాకపోయినా నిరుత్సాహపడినా తను సహించగలదా! అయినా అమ్మకి బొత్తిగా ఏమి తెలీదు.

''ఏమే మళ్ళీ పుస్తకం పట్టావు! చీర మార్చుకోవే అంటే వినవు కదా! నలిగిపోతుందని కదా చెప్తున్నాను. పొద్దున్న పక్కింటి కామేశ్వరికి చూపించాను. ఆ చీర ఎనిమిది వందలకి తక్కువ వుండదని చెప్పింది. తెలుసా!'' అంది బుద్ధి చెప్తున్న ధోరణిలో.

## అంతా హాస్యమయం



**1972**లో తూర్పు గోదావరి జిల్లా రచయితల మహాసభలు కాకినాడలో జరిగాయి. ఓ వంద మంది పైగా ప్రతినిధులు పాల్గొన్న ఆ సభలో మొక్కపాటి నరసింహశాస్త్రి గారు అధ్యక్ష పీఠం అలంకరించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన సాహిత్య సభ సాగి సాగి మధ్యాహ్నం ఒంటిగంట దాకా నడిచింది.

ఆనాటి ఎజెండాలో చివరి అంశం ''దివంగతులైన కవి ప్రముఖులకు సంతాపం ప్రకటించడం-'' ప్రతినిధులు అప్పట్లో ఏఏ దేశాల్లో ఎవరెవరు ప్రముఖ రచయితలు మరణించారో ఒక జాబితా తయారు చేస్తున్నారు. లిస్టు క్రమక్రమంగా పెరిగిపోతోంది. కాలాతీతం అయిపోతోంది. అధ్యక్ష పీఠం నుంచి మొక్కపాటి వారు సమావేశాన్ని ముగించడానికి తొందర పడుతున్నారు. అవతల భోజన సమయం మించిపోతోంది. సభ్యులు యిదేమీ పట్టించుకోకుండా లిస్టులో పేర్లు సూచించే పనిలో పడిపోయారు. ఈ పరిస్థితి మొక్కపాటి వారికి విసుగు, కోపం తెప్పించింది. ఆయన మైకు అందుకుని- ''అయ్యా, సభ ముగిద్దామంటే తమరు వినకుండా మీరు గతించిన పెద్దల లిస్టు తయారు చేస్తున్నారు. వంటలు పూర్తి అయినాయి. పదార్థాలు చల్లారిపోతున్నాయి. మీరు ఇక ఎంతమాత్రం జాప్యం చేసినా నా పేరు కూడా ఆ జాబితాలో చేర్చవలసి వస్తుంది'' అన్నారు తన అసహనాన్ని కూడా హాస్యంలోకి మారుస్తూ-

''అనడమే కనిపిస్తోంది. నీ చెవిలో పడడమే లేదు'' అంది.

''మారుస్తాగా'' అంది.

''అవునూ! చెప్పిన మాట వెంటనే వినవు. ముచ్చు మూడు రూపులా తండ్రి పోలికే. నోట్లోంచే ఊడిపడ్డావు మా తల్లీ'' అంది. శశి వెయ్యి దేవుళ్ళకి మొక్కుకోవడం మొదలుపెట్టింది. ''అవునూ! ఇంత మొండి తనమైతే రేపు అత్తారింట్లో...''

బయట గేటు చప్పుడైంది. కాంతమ్మ మాటలు ఆపేసింది. శశి ఆశగా వీధి వైపు చూసింది. అతనే- ఒక్క పరుగు తీసింది. అతను వస్తూనే పక్క గదిలోకి వెళ్ళిపోయారు. మంచినీళ్ళ గ్లాసు తీసుకుని అతని వెనకాలే వెళ్ళి నీళ్ళ గ్లాసు కిటికీలో పెట్టి అతన్ని చూసింది. అతను ఆశ్చర్యంగా భార్యని చూసి, మురిపెంగా ముద్దు పెట్టుకుని గట్టిగా కౌగలించుకున్నాడు.

''శశీ! ఈ చీరలో నువ్వెంత బాగున్నావో తెలుసా'' అంటూన్న అతని మాటలు పరవశంగా వింది. ఆ మాటల కోసం ఎంతసేపుగానో ఎదురు చూస్తోంది. ఆ మాటలు తియ్యగా గుండెల్ని తాకుతున్న వేళ-


''అమ్మాయీ శశీ! చీర మార్చుకుని కంచాలు మంచినీళ్ళూ పెట్టు- అన్నాలు వడ్డిస్తాను'' అంటూ సూదైన బాణాల్లా తల్లి మాటలు దూసుకొచ్చాయి.

శశి ఏదో సమాధానమివ్వబోయింది. అతనామెకా అవకాశం ఇవ్వలేదు. అమ్మకి నిజంగా బుద్ధి లేదు అనుకుంది శశి మనసులో.

### మూగ ప్రతినిధి

సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు, ప్రచురణ కర్త, వాణిజ్యవేత్త అయిన శివలెంక శంభుప్రసాద్ గారు కొన్నాళ్ళు పార్లమెంటు సభ్యులుగా వున్నారు. అయితే ఆయన పార్లమెంటులో ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం, వాద ప్రతివాదాలకు దిగడం వుండేది కాదు.

ఒకసారి ఈ విషయమే ప్రస్తావిస్తూ ఒక మిత్రుడు ''ఏమండీ పార్లమెంటులో మీరెప్పుడూ మాట్లాడరేం'' అని అడిగాడు. అందుకు శంభు ప్రసాద్ గారు నవ్వేసి ''అశేష మూగ ప్రజానీకానికి నేను ప్రతినిధిని కదా- నేనేం మాట్లాడగలను'' అన్నారట. మరింక ఆ మిత్రుడు కిమ్మనలేదు.




అత్యాధునిక Whole Body C.T. స్కాన్ ప్రారంభించబడినది

తెలంగాణా జిల్లాలోకెల్లా ప్రప్రథమంగా

MAMMO GRAPHY (రొమ్ము క్యాన్సర్ కనుగొను) సౌకర్యం

**FACIELITIES AVAILABLE**

- Whole body CT Scan
- Whole Body Colour Doppler
- Mammography 500 MA X-Ray
- Computerised ECG and Computerised Lab



Dr. T. RAMESH MD, DMRD
(Radiologist)

వెంకటేశ్వర సిటీ & సోనో స్కాన్ సెంటర్

విజయటాకీస్ రోడ్, II బస్ డిపో ఎదురుగా, హన్మకొండ. Ph:70292